నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్
నారాయణపేట

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES


# బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం



- గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- ఇంటింటికీ తిరిగి ప్రచారం

8

గిరిజన మహిళను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## దగాకోరు కాంగ్రెస్‌ను..

# పాతరేద్దాం

- సంక్షేమ పథకాలు వద్దని ఈసీకి ఫిర్యాదు చేస్తారా..?
- పేదలంటే ఎందుకంత కడుపుమంట
- ఇలాంటి సన్యాసులకు ప్రజలే బుద్ధి చెప్పాలె..
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- పాలమూరులో జోరుగా ఎన్నికల ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

60ఏండ్లు పాలించి పాలమూరును కరువు జిల్లాగా కాంగ్రెస్ మార్చిందని, నేడు ఆరు గ్యారెంటీలంటూ గ్యారెంటీ లేని హామీలతో ప్రజలను మరోసారి దగా చేయాలని చూస్తున్నదని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్కాంలకు మారుపేరుగా నిలిచిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మితే అభివృద్ధి వెనక్కి వెళ్లిపోతుందని, దగాకోరు పార్టీని పాతరేసి ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని మంత్రి కోరారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోనిబ ఒడమీదిపల్లి, గొల్లబండతండా, రాజీవ్ గృహకల్పతోపాటు పోతన్‌పల్లి,మా చన్‌పల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. డప్పు చప్పుళ్లతో ర్యాలీగా వచ్చి ఘన స్వాగతం పలికారు. మంత్రిని పార్టీశ్రేణులు భుజాలపై ఎత్తుకొని అభిమానం చాటారు. అలాగే పోతన్‌పల్లిలో మంత్రి శ్రీనన్న కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మక్తల్‌కు చెందిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజుల ఆశిరెడ్డి, బీజేపీ దళితమోర్చ సీనియర్ నేత జయానంద్‌తోపాటు పలువురు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

– మహబూబ్‌నగర్ టౌన్/అర్బన్/పాలమూరు

8



పాలమూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా మాచన్‌పల్లిలో వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## మోసగాళ్లను నమ్మితే గోసపడుతాం

- కాంగ్రెసోళ్లు వస్తే రాష్ట్రం ఆగమైతది
- పేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- కోయిలకొండ మండలంలో ఎన్నికల ప్రచారం

8

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- అడ్డాకులలో కార్యకర్తల సమావేశం

8



వృద్ధులకు బీఆర్ఎస్ కరపత్రం అందిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు

# సమరోత్సాహం

4

**మరింత పెరిగిన బీఆర్ఎస్ గ్రాఫ్**

- బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్..
- జనాదరణతో గెలుపు ఖాయమన్న దళపతి

గులాబీ పార్టీ అభ్యర్థులకు రెట్టింపు విశ్వాసం

గులాబీ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొన్నది. గురువారం అచ్చంపేట, వనపర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. జనం నుంచి అభిమానం ఉవ్వెత్తున ఎగిసింది. ఎక్కడ చూసినా గులాబీ ప్రభంజనం కనిపించింది. సీఎం కేసీఆర్‌ను చూసేందుకు లక్షలాదిగా కదిలిరాగా.. రెండు సభలు జన ఉప్పెనను తలపించాయి. అనుకున్న దానికంటే రెట్టింపు స్థాయిలో కదంతొక్కారు. జనాదరణ చూస్తే వార్ వన్‌సైడే.. అని గులాబీ దళపతి చెప్పగానే సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది. గులాబీ పార్టీ అభ్యర్థుల్లో గెలుపుపై మరింత విశ్వాసం పెరిగింది. గ్రామాలు, పల్లెలు, పట్టణాలు, తండాలు, గూడెలు నీరాజనం పలుకుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచింది. వివిధ పార్టీల నుంచి వలసలు వస్తుండడంతో పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతమవుతున్నది. పార్టీశ్రేణులు మరోత్సాహానికి సై అంటుండగా.. ప్రతిపక్షాలు మాత్రం కారు స్పీడ్‌ను అందుకోలేక కుదేలవుతున్నాయి.

– వనపర్తి (నమస్తే తెలంగాణ) /అచ్చంపేట, అక్టోబర్ 27

- అచ్చంపేట, వనపర్తిలో సీఎం సభలు సక్సెస్
- రెండుచోట్ల ఉవ్వెత్తున ఎగిసిన అభిమానం
- లక్షలాదిగా కదలివచ్చిన జన ప్రవాహం
- కదంతొక్కుతూ రెట్టింపు సంఖ్యలో రాక
- సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న జనం





- ప్రతిపక్షాలు కుదేలు